

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సంపుటి : 14 | సంచిక : 29 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 27-01-2026 | పేజీలు :12 | వెల :03/-


నేడు పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి.. నివాళులర్పించిన సీఎం చంద్రబాబు..




## హార్వర్డ్ కెనెడీ స్కూల్లో సీఎం రేవంత్‌రెడ్డి కొత్త అధ్యాయం

పల్లె వెలుగు




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో తన ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. రాష్ట్ర పాలనలో ఆధునిక దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా ఆయన ఈ శిక్షణలో పాల్గొన్నారు. 21కోర్సులో సీఎం పాల్గొన్నారు. ఈ క్రమంలోనే సెషన్‌తో తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే తరగతులు ప్రారంభమై, సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి. ఇందులో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చురుగ్గా పాల్గొంటున్నారు. బోస్టన్ నగరంలో ప్రస్తుతం వాతావరణం అత్యంత కఠినంగా ఉంది. 'ఫెర్న్' మంచు తుఫాను కారణంగా అక్కడ వింటర్ ఎమర్జెన్సీ విధించారు. సుమారు 2 అడుగులకు పైగా మంచు పేరుకుపోయింది. ఉష్ణోగ్రతలు మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఇంతటి గడ్డకట్టే చలిని కూడా లెక్కచేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి తన తరగతులకు హాజరవుతుండటం గమనార్హం.

## బండ్ల గణేశ్‌ను ఫోన్‌లో పరామర్శించిన మంత్రి నారా లోకేశ్

అమరావతి, జనవరి 26:




సినీ నిర్మాత బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో ఆయన కాలినొప్పితో బాధపడుతున్నారు. విషయం తెలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్. పాదయాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాలినొప్పి నుంచి త్వరగా కోలుకుని, మొక్కు చెల్లించుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో అరెస్టైన సమయంలో తాను తిరుమల వేంకన్నకు మొక్కుకున్నానని బండ్ల గణేశ్ చెప్పిన విషయం తెలిసిందే. జైలు నుంచి చంద్రబాబు విడుదలై ఎన్నికల్లో గెలిచి మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. బండ్ల గణేశ్ తన మొక్కును తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు.

## మహనీయుల త్యాగాలే స్ఫూర్తిదాయకం



1. దేశభక్తితో రాష్ట్ర ప్రగతికి కృషి
2. అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం
3. కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి
4. సోమవారం కన్నుల పండువగా 77వ భారత గణతంత్ర వేడుకలు

కర్నూలు/న్యూసిటీ, జనవరి 26 పల్లె వెలుగు

## భారత్ ఎఫెక్ట్.. పాక్‌తో డీల్‌కు యూఏఈ కటీఫ్

న్యూఢిల్లీ పల్లె వెలుగు :




భారత్‌కు మరింత చేరువయ్యేందుకు కొంతకాలంగా ప్రయత్నాలు సాగిస్తున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తాజాగా పాకిస్థాన్ కు అదిరిపోయే షాకిచ్చింది. ఆ దేశంతో కుదుర్చుకున్న ఎయిర్‌పోర్ట్ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించింది. యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ జనవరి 19న భారత్‌లో పర్యటించిన వెళ్లిన వారం రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ఆసక్తికరం. యూఏఈ ప్రెసిడెంట్ బిన్ జాయెద్ భారత్ పర్యటనలో రెండు గంటల సేపు ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొని ఆ వెంటనే వెళ్లిపోయారు. ఈ సమావేశంలో కీలక ఒప్పందాలు జరిగినట్టు రెండు దేశాలూ ప్రకటించాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌తో గత ఏడాది ఆగస్టులో చేసుకున్న ఎయిర్‌పోర్ట్ డీల్‌ను రద్దు చేసుకుంటున్నట్టు యూఏఈ ప్రకటించింది. ఇస్లామబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను నిర్వహిస్తామని అప్పట్లో రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. కాగా, పాక్‌తో డీల్‌ను యూఏఈ రద్దు చేసుకున్నట్టు పాకిస్థాన్ మీడియాలో కూడా కథనాలు వచ్చాయి. ఎయిర్‌పోర్ట్ నిర్వహణలో స్థానిక భాగస్వామిని ఎంపిక చేసుకోవడంలో యూఏఈ విఫలమైందని, ఈ విషయంలో పలుమార్లు జాప్యం తలెత్తి.. చివరికి ఆ ఒప్పందంపై యూఏఈ ఆసక్తి కోల్పోయిందని ఆ కథనాలు పేర్కొన్నాయి.

## రాహుల్, ఖర్గేను అవమానించారు మోదీ ప్రభుత్వంపై షర్మిల ఫైర్

ఢిల్లీ, జనవరి 26 పల్లె వెలుగు



బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీపై ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపబ్లిక్ డే వేడుకల్లో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేను అవమానించారని ధ్వజమెత్తారు. సోమవారం ఇందిరాభవన్‌లో సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి షర్మిల హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం తెలియదు ,రాజ్యాంగాన్ని గౌరవించడం రాదని మండిపడ్డారు.

### -అంబేద్కర్‌ను అవమానించారు

నిండు సభలో మహాత్మా గాంధీని, అంబేద్కర్‌ను అవమానించారని షర్మిల ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్యం , సోదరభావం కోసం రాహుల్ గాంధీ 3 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారని ప్రస్తావించారు. దేశంలో బీజేపీ అనే చీకటి నుంచి కాంగ్రెస్ అనే వెలుగు చూస్తారని చెప్పుకొచ్చారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూస్తామని తెలిపారు. ఈరోజు కొన్ని రాష్ట్రాల పీసీసీలతో సమావేశం జరిగిందని వెల్లడించారు.

## మేడారంలో చిందేసిన న్యూజిలాండ్ కళాకారులు

మేడారం,పల్లె వెలుగు





మేడారం మహాజాతర వేళ అద్భుతమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారంలో సమ్మక్క- సారలమ్మ అమ్మవార్ల గద్దెల వద్ద న్యూజిలాండ్ కళాకారులు చేసిన సందడి చేశారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### మేడారంలో 'హకా' నృత్యం

న్యూజిలాండ్‌కు చెందిన 'మావోరీ' తెగ ప్రజలు ప్రదర్శించే సాంప్రదాయ యుద్ధ నృత్యమే ఈ 'హకా'. ఇది చాలా శక్తివంతమైనది. పాదాలను నేలకేసి కొడుతూ, గట్టిగా శబ్దం చేస్తూ, ముఖ కవళికల ద్వారా వీరత్వాన్ని ప్రదర్శించడం ఈ నృత్యం ప్రత్యేకత. ఒక గిరిజన సంస్కృతికి (తెలంగాణ) మరో అంతర్జాతీయ గిరిజన సంస్కృతి (న్యూజిలాండ్) వందనం సమర్పించినట్లుగా ఈ ప్రదర్శన సాగింది.

## సినీనటుడు మాగంటి మురళీమోహన్‌కు -పద్మశ్రీ అవార్డు

రాజమహేంద్రవరం, జనవరి 25



ప్రముఖ సినీ నటుడు, రాజ మండ్రి మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌కు పద్మశ్రీ అవార్డు లభిం చింది. కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఈ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. నటుడిగా, నిర్మాతగా ఆయన 60 ఏళ్ల కృషిలో 350 కంటే అధి కంగా సినిమాలు చేశారు. అంతేకాక ఆ రో గ్యం, విద్యారంగాల్లో సేవలను విస్తరించా రు. ఈ నేపథ్యంలో ఆయననకు పద్మశ్రీ అ వార్డు లభించింది 2014-19 మధ్య రాజ మండ్రి నుంచి తెలుగుదేశం పార్టీ ఎంపీగా బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. సినీ నటుడిగా తెలుగు ప్రజలకు సుపరిచరిస్తుడైన మురళీమోహన్ రాజమహేంద్ర వరం పార్లమెంటరీ ప్రజలకు ఎంపీగా బాగా తెలిసిన నేత. ఆయన ఈప్రాంత ప్రజలతో చాలా సన్నిహితంగా ఉండేవారు.

## మా వాళ్లతో జాగ్రత్త-పాక్‌కు టీమిండియా మాజీ క్రికెటర్ వార్నింగ్

పల్లె వెలుగు



టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో భారత బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. పాకిస్థాన్ టీ20 ప్రపంచ కప్ ఆడటానికి రాకపోవడమే మంచిదంటూ కామెంట్స్ చేశాడు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సర్వం సిద్ధం

పల్లె వెలుగు



ఇంటర్మీడియట్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు.కర్నూలులోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను సిద్ధం చేసిన కళాశాల నిర్వాహకులు. నేటి నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహణ జిల్లాలో హాజరు కానున్న 21,150 మంది విద్యార్థులు. ఇంటర్మీడియట్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ జరగనున్నాయి. జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ ప్రాక్టికల్స్ పరీక్షలకు జిల్లాలో వంద పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ యాజమాన్య కళాశాలల్లో 38, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో 62 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కళాశాలల నుంచి బైపీసీ, ఎంపీసీ, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు మొత్తం 21,150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బైపీసీ విద్యార్థులు 5076, ఎంపీసీ 10,803 మంది, ఒకేషనల్ విద్యార్థులు 5172 మంది ఉన్నారు. కర్నూలు నగరంలోని మొత్తం 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 27న జరిగే ప్రాక్టికల్స్ పరీక్షలు ఐదు విడతల్లో కొనసాగనున్నాయి. ఒక్కొక్క స్పెల్ ఐదు రోజులు జరగనుంది. ఒకేషనల్ కోర్సు స్పెల్ ఈ నెల 27 నుంచి 31 వరకు, జనరల్ కోర్సు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు కొనసాగుతాయి. ప్రాక్టికల్స్ పరీక్షలను అధికారులు ఎక్కడినుంచైనా పర్యవేక్షించేందుకు వీలు కల్పించారు. ప్రాక్టికల్స్‌కు ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. డీవీఈవో, ఆర్ఐవో, డీవీఈసీ టీమ్, అధ్యాపకులతో కూడిన స్క్వాడ్ బృందాలు ఈ పరీక్షలను తనిఖీ చేస్తాయి. పరీక్షలో ఏదైనా సమస్య వస్తే వాటిని వెంటనే నివృత్తి చేసుకోవడానికి ఆర్ఐవో, కన్వీనర్ నెంబర్ 9392911810, కంట్రోల్ రూమ్. 08518-222047ను అందుబాటులో ఉంచారు.

## అందాల జలపాతం -అభివృద్ధి శూన్యం

పల్లె వెలుగు



మండలంలోని దోనుగుమ్ముల జలపాతం కనీస అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల సందర్శకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దోనుగుమ్ముల జలపాతం.కనీస వసతులు లేని దోనుగుమ్ముల. సౌకర్యాలు లేకపోయినా తరలి వస్తున్న పర్యాటకులు పర్యాటక శాఖ దృష్టి సారించాలని స్థానికుల వేడుకోలు.మండలంలోని దోనుగుమ్ముల జలపాతం కనీస అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల సందర్శకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాలిబాట మినహా రహదారి సౌకర్యం లేని ఈ జలపాతాన్ని సెలవు రోజుల్లో వందల సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తుంటారు. జలపాతం వద్ద కనీస సదుపాయాలు కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని దోనుగుమ్ముల జలపాతాన్ని 2015లో 'ఆంధ్రజ్యోతి' తొలిసారిగా బాహ్య ప్రపంచానికి పరిచయం చేసింది. నాటి నుంచి ఈ జలపాతాన్ని పర్యాటకులు సందర్శిస్తున్నారు. గత రెండేళ్లుగా సందర్శకుల సంఖ్య క్రమంగా పెరిగింది. ప్రస్తుతం శని, ఆది, సోమవారాల్లో వందల సంఖ్యలో పర్యాటకులు జలపాతాన్ని సందర్శిస్తున్నారు. కార్తీక మాసంలో వేల సంఖ్యలో పర్యాటకులు జలపాతాన్ని సందర్శిస్తుంటారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 27-01-2026

## గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించిన సిపిఐ నంద్యాల జిల్లా నేతలు

?





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు పతాక ఆవిష్కరణ నిర్వహించారు.జెండా ఆవిష్కరణ అనంతరం భారత రాజ్యాంగన్ని కాపాడడానికి, దేశ సార్వభౌమ అధికారాన్ని కాపాడడానికి, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగ నాయుడు , గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ , ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య సేవ కేంద్రంలో ఉత్తమ సేవలు అందించి ప్రశాంశ పత్రం పొందిన ఆలీ భాష



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి ఆయుష్మాన్ ఆరోగ్య సేవా కేంద్రంలో (గతంలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు) గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించే కేంద్రాలు. ఇవి ఉచిత మందులు, డయాగ్నోస్టిక్స్, మరియు మాతా-శిశు సంరక్షణతో సహా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలను (పెసరవాయి) గ్రామంలో ప్రజలకు సేవలు అందిస్తు ప్రజల్లోకి అవగాహన కల్పిస్తూ ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఆలీ భాష ను జనవరి 2026 సంవత్సరము రిపబ్లిక్ డే 26 సందర్భంగా గ్రామంలో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి గడివేముల ప్రాథమిక వైద్య సేవ కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గారి చేతుల మీద ఉత్తమ ప్రశంసా పత్రం, మెమొంటో అందుకున్నారు గ్రామంలో మంచి సేవలందించిన ఆలీ భాషను డాక్టర్ కిరణ్ కుమార్ గారు అభినందించారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గడివేముల ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా గడివేముల మండలం లో గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయం లలో ఘనంగా మూడు రంగుల జెండాను కార్యాలయాల ఎదుట ఆవిష్కరించడం జరిగింది,77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి సేవలందించిన మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎందరో మహానుభావులు త్యాగాలు చేసి ప్రాణాలర్పించి మన దేశ స్వతంత్ర పోరాట హక్కులను సాధించిన వారి గురించి తెలిపారు. గడివేముల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన 11 మందికి జ్ఞాపికలు అందజేయబడినవి. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ మరియు జడ్పిటిసి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కార్యాలయపు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.




## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు నందమూరి నగర్ నందు గల పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు నాయకులకు విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉర్దూ డి ఐ హాసముద్దీన్ కి ఆయన చేతుల మీదగా శాలువతో సత్కరించడం జరిగింది. అలాగే హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి కి కూడా వారి చేతుల మీదగా సత్కరించటం జరిగింది. అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి అలాగే గేమ్స్ నందు నందు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది. అదే విధంగా రాబోయే రోజుల్లో మన స్థానిక మంత్రి వర్యులు ఎన్ ఎం డి.ఫరూక్,అలాగే వారి కుమారులు ఎన్.ఎం.డి.ఫిరోజ్ , ఎన్ ఎం డి.ఫయాజ్ ఆధ్వర్యంలో పాఠశాల మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకొని వెళతాం అని ఆయన అన్నారు. అదే విధంగా పాఠశాల నందు ఏదన్నా వస్తువు తీసుకోనుటకు తనవంతుగా 5,000 రూపాయలు ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డి ఐ హాసముద్దీన్ ,పాఠశాల హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి ,టీచర్ పీరా సాహెబ్ ,స్థానిక టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు,హిమామ్ హుస్సేన్,వడ్డే నాగేంద్ర,టీడీపీ జిల్లా సెక్రటరీ సౌభాగ్యవతి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్






**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా హాజరై ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం పోలీసు కార్యాలయ సిబ్బందికి మరియు పరిపాలన ఉద్యోగులకు మిఠాయిలు పంచి పెడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు ఆర్.ఎస్.ఐ కాళీ చరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు రింగ్ రోడ్డుపై 'సంకల్ప' గర్జన: సినీ నిర్మాత బండ్ల గణేష్‌కు బిజెపి శ్రేణుల ఘన స్వాగతం!





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
సంచలన సినీ నిర్మాత బండ్ల గణేష్ తలపెట్టిన 'సంకల్పయాత్ర' సోమవారం కర్నూలు గడ్డపైకి అడుగుపెట్టింది. నగరంలోని రింగ్ రోడ్డు వద్దకు చేరుకున్న యాత్రకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవితేజ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నీరాజనాలు పట్టాయి. ఈ భేటీలో బిజెపి సీనియర్ నాయకులు సత్యసాయి రామకృష్ణ, కల్లూరు అర్బన్-2 సెక్రటరీ శివలింగం, మరియు అశోక్ తదితరులు పాల్గొని బండ్ల గణేష్‌ను సాదరంగా ఆహ్వానించారు.
అభివృద్ధి దిశగా నా అడుగు: బండ్ల గణేష్ యాత్ర సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "కర్నూలు ప్రజల ఆత్మీయత వెలకట్టలేనిది. ఒక గొప్ప సంకల్పంతో నేను మొదలుపెట్టిన ఈ యాత్రకు కర్నూలులో లభిస్తున్న స్పందన చూస్తుంటే నా బాధ్యత మరింత పెరిగినట్లు అనిపిస్తోంది. బిజెపి యువ నేత రవితేజ మరియు ఇతర సీనియర్ నాయకులు నన్ను కలిసి సంఘీభావం తెలపడం నాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. సమాజ హితమే పరమావధిగా సాగుతున్న ఈ సంకల్పయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. జన చైతన్యానికి మారుపేరు ఈ యాత్ర: బిజెపి నేత రవితేజ. బిజెపి నాయకుడు రవితేజ మాట్లాడుతూ.. "బండ్ల గణేష్ చేపట్టిన ఈ సంకల్పయాత్ర సమాజంలో పెను మార్పులకు నాంది పలకబోతోంది. కర్నూలు రింగ్ రోడ్డుపై వారిని కలిసి, యాత్ర ఉద్దేశాలను చర్చించడం ఒక మంచి అనుభూతిని ఇచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం, ప్రజా సమస్యలపై పోరాటంలో బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుంది. ఇలాంటి సామాజిక యాత్రలకు మా మద్దతు ఎప్పటికీ ఉంటుంది" అని స్పష్టం చేశారు.

మంగళవారం 27-01-2026

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# అమరావతి నగర్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బరాడ్డి అధ్యక్షతన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి చేతులమీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం చేసిన అనంతరం కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగష్టు 15స్వతంత్రము వచ్చినప్పటికి వివిధ మతాల, కులాల, వివిధ రకాల సంప్రదాయాలు వివిధ భాషలు కలిగినటువంటి భారతదేశాన్ని ఏకతాటిపైన నడిపించాలంటే ఖచ్చితంగా కొన్ని నియమనిబంధనలతో మన దేశాన్ని మనమే పరిపాలన చేసుకోవాలంటే బ్రిటిష్ వారు వదిలి వెళ్ళిన రాజ్యాంగం అమలు చేసుకుంటే భారతదేశ పురోభివృద్ధి సాధ్యం కాదని గుర్తించిన పెద్దలు,నూతన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొనుటకు కొంత మంది మేధావులతో కమిటీ ఏర్పాటు చేసుకోవడమే కాకుండా కమిటీ సభ్యులు వివిధ దేశాల్లో పర్యటించిన కమిటీ సభ్యులు భారతదేశానికి అనుగుణమైన రాజ్యాంగాన్ని రచించుకుని 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించకున్న శుభదినం కాబట్టే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే గా జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. అనంతరం పాఠశాల తరుపున నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీమతి గీతా పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు ఆదోని నియోజకవర్గంలో ఉమాపతి నాయుడు. కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదోని టిడిపి ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, దేశభక్తి నినాదాలతో వేడుకను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆస్పరి పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది పోలీస్ సిబ్బంది.**
**స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో గణతంత్ర దినోత్సవ వేడుకలు.**

**ఆదోని (పల్లె వెలుగు)**
వేడుకలు77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్పరి పోలీస్ స్టేషన్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిఐ గంగాధర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 న స్వతంత్రం వచ్చినప్పటికీ వివిధ మతాల కులాల వివిధ రకాల సంప్రదాయాల వివిధ భాషల కలిగినటువంటి భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించాలంటే కచ్చితంగా కొన్ని నియమ నిబంధనలతో మన దేశాన్ని మనమే పరిపాలన చేసుకోవాలంటే బ్రిటిష్ వారు మన భారతదేశాన్ని వదిలి వెళ్లిన రోజే పురోభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. కొంతమంది మేధావులతో కమిటీ ఏర్పాటు చేసుకుని భారతదేశానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని రచించుకుని 1950 జనవరి 26వ తేదీన రావిద్యంగాన్ని ఆమోదించుకున్న శుభదినంగా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మారుతి, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన సిఐ రామాంజులు

**మంత్రాలయంలో కర్ణాటక భక్తులకు ఎదురైన చేదు అనుభవం.**
**వారు ఎక్కవలసిన బస్సు మిస్సైంది.**



**ఆదోని (పల్లె వెలుగు):**
మంత్రాలయంలో మహిళా భక్తులకు ఎదురైన చేదు అనుభవాన్ని పోలీసులు తమ చాకచక్యంతో మధుర జ్ఞాపకంగా మార్చారు. బెంగళూరు నుంచి వచ్చిన చైత్ర, శ్వేత అనే భక్తులు తాము బుక్ చేసుకున్న బస్సు సమయం కంటే ముందే వెళ్ళిపోవడంతో ఇబ్బంది పడుతూ మంత్రాలయం పోలీసులను ఆశ్రయించారు. సీఐ రామాంజులు తక్షణమే స్పందించి, అప్పటికే బళ్లారి దాటిన ట్రావెల్స్ నిర్వాహకులను గట్టిగా హెచ్చరించారు. దీంతో దారికి వచ్చిన ట్రావెల్స్ యాజమాన్యం టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వడమే కాకుండా, పోలీసులు స్వయంగా మరో బస్సులో వారికి టికెట్లు బుక్ చేయించి పంపించారు. ఆపదలో అండగా నిలిచిన సీఐ రామాంజులు, ఎస్సై మల్లికార్జునల మానవత్వంపై మహిళా భక్తులు ప్రశంసల జల్లు కురిపించారు.

# ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు ప్రశంశాపత్రం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 26:**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ కు ప్రశంసా పత్రం లభించింది. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీల సమక్షంలో బండి ఆత్మకూరు గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణ అధికారిగా పనిచేస్తున్న ఏ నాగప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బండి ఆత్మకూర్ ఓంకార దేవస్థానం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, మండల స్థాయి అధికారులు ఈవో నాగప్రసాద్ ను అభినందించారు.?

# ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఏడి మధుసూదన్ రెడ్డి



**బేతంచెర్ల పల్లె వెలుగు (జనవరి 26):-**
ఉత్తమ సబ్స్టేషన్ గా బేతంచెర్ల. బేతంచెర్ల సబ్ స్టేషన్ ను ఉత్తమ సబ్స్టేషన్ గా ఎన్నుకున్నారు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బేతంచెర్ల సబ్ స్టేషన్ అధికారి ఏడి మధుసూదన్ రెడ్డికి ఉత్తమ అధికారిగా ప్రశంశాపత్రాన్ని డోన్ డివిజన్లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ జు.జు కమలాకర్ రావు చేతులమీదుగా అందించారు. అదేవిధంగా లైన్ ఇన్స్పెక్టర్ మస్తాన్,లైన్మెన్ నాగరాజు,,రాముడు,ఎనర్జీ అసిస్టెంట్ మాలిక్ భాష,పోల్ టు పోల్ భాస్కర్ కు వారి ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందించారు. వీరికి విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, శివన్న, ఫోర్ మెన్ సురేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ నిరంజన్, చిన్న సుబ్బయ్య, సోమన్న లు అభినందించారు.

# గడివేముల పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 న స్వతంత్రం వచ్చినప్పటికీ వివిధ మతాల కులాల వివిధ రకాల సంప్రదాయాల వివిధ భాషల కలిగినటువంటి భారతదేశాన్ని ఏకతాటిపై నడిపించాలంటే కచ్చితంగా కొన్ని నియమ నిబంధనలతో మన దేశాన్ని మనమే పరిపాలన చేసుకోవాలంటే బ్రిటిష్ వారు మన భారతదేశాన్ని వదిలి వెళ్లిన రోజే పురోభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. కొంతమంది మేధావులతో కమిటీ ఏర్పాటు చేసుకుని భారతదేశానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని రచించుకుని 1950 జనవరి 26వ తేదీన రావిద్యంగాన్ని ఆమోదించుకున్న శుభదినంగా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీ రిపబ్లిక్ డే గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 27-01-2026

# ఉత్తమ అసిస్టెంట్ ఇంజనీర్ గా వెంకటరాముడు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 26:**



పంచాయతీరాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకటరాముడు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 77వ జాతీయ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ ల సమక్షంలో వెంకట్రాముడు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీరింగ్ గా పని చేస్తున్న వెంకటరాముడు విధి నిర్వహణలో సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. బండి ఆత్మకూరు మండలం తో పాటు మహానంది మండలానికి ఇన్చార్జిగా కూడా పనిచేస్తున్నారు. మండలంలోని గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెం ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గ నియా దత్తత తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గూడెం లో జరిగే అభివృద్ధి పనులలో ఏఈ వెంకట్ రాముడు పాలుపంచుకున్నారు. ప్రత్యేకంగా బండి ఆత్మకూరులోని వంతెన పై ఇరువైపులా రింగ్ వాల్ ఏర్పాటు లో కూడా కలెక్టర్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వెంకట్రాముడు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీకి చెందిన వివిధ నాయకులు కార్యకర్తలు ఏఈ అభినందించారు.

# ఎమ్మెల్యే చరిత రెడ్డి చొరవతో బూజనూరు, గ్రండివేముల,గ్రామాలకి 25 లక్షల పనులు





**పల్లె వెలుగు దినపత్రిక**

గడివేముల నంద్యాల జిల్ల పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరీ చరిత రెడ్డి సహకారంతో బుజానూరు గ్రంధివేముల గ్రామంలో సీసీ రోడ్లు మంజూరు అయినట్లు మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో గత ఆరు నెలల క్రితం గ్రామంలో పర్యటించిన ఆయన ఎక్కడెక్కడ సీసీ రోడ్లు అవసరమో వాటినన్నిటిని ప్రభుత్వానికి ప్రతిపాదించి కూటమి ప్రభుత్వం సహకారంతో, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి చొరవతో శాంక్షన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించి బూజనూరు, గ్రంధివేముల గ్రామంలో ప్రతి సందులో సిసి రోడ్లు ఉండేటట్లుగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ భాస్కర్, పంట రామచంద్రారెడ్డి, ఎస్వి రామ్మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# చెంచుగూడెంలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 26:**

బండి ఆత్మకూరు మండల డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం సోమవారం మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుడు చెరువు చెంచుగూడెంలను సందర్శించారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప గిరిజనులతో వెలుగోడు లో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్టీ కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా గిరిజన గూడెం సందర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో గిరిజన గూడెంలను సందర్శించారు. నాయిని చెరువులోని చెంచు కాలనీలో సిమెంట్ రోడ్లు, కాలువలు,వీధి దీపాలు కావాలని కోరారు అని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. నారపురెడ్డి కుంటలో విద్యుత్ స్తంభాల ఏర్పాటుతోపాటు సిమెంటు రోడ్లు నిర్మించాలని కోరారు మరుగుదొడ్ల సౌకర్యం కూడా కల్పించాలని తమ పంట పొలాలకు బోర్లు కూడా వేయించాలని కోరడం జరిగిందని ఈ విషయాలను కూడా ఉన్నతాధికారులకు నివేదికను పంపడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం వివరించారు.

# దేశభక్తి గీతాలతో ఆకట్టుకున్న చిన్నారులు







**మహానంది, పల్లె వెలుగు**

దేశభక్తి గీతాలతో చిన్నారులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం-2లో టీచర్ కె.లక్ష్మి నారాయణమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు సంస్కృతిగా పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంగన్వాడీ టీచర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ.. వారి ఆదర్శాలకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు.

# గండికోట సాంస్కృతిక మహోత్సవములలో గణిత శాస్త్ర అధ్యాపకుడు ఎం.ఎండి.రఫీ కి ఘన సత్కారం

**పల్లె వెలుగు కడప.**

వైయస్సార్ జిల్లా, సి.పి బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో తెలుగు కళావేదిక ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక మహోత్సవములు డాక్టర్ కోడూరు సుమన శ్రీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ఉపకులపతి జయరామ్ రెడ్డి, సామాజిక సేవా తత్పరులు డాక్టర్ గోపీనాథ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీ రంగాచార్యులు హాజరయ్యారు. అతిథులు, విశిష్ట అతిథులు, సాహితీవేత్తలు, కవులు తెలుగు తల్లి చిత్రపటానికి పూల మాలార్పణ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలుగు కళావేదిక అధ్యక్షురాలు డాక్టర్ కోడూరు సుమనశ్రీ ప్రసంగిస్తూ కవులు, కళాకారులు తెలుగు వారి యొక్క గొప్ప పరిపాలనను, సాహిత్యాన్ని కవులు, రచయితలు, సాహితీ ప్రియులు వారి రచనల వల్ల సృజనాత్మకత,సాంస్కృతి, సాంప్రదాయాలు,చరిత్ర,సాహిత్యము పర్యాటక క్షేత్రాలు, వారసత్వ సంపద వెలుగులోకి తేవాలి అన్నారు. ఉప కులపతి జయరామిరెడ్డి ప్రసంగిస్తూ తెలుగు భాష మాధుర్యం, మన వారసత్వ సంపదలు, సంస్కృతి గురించి వివరించారు. సాహితీ తత్వవేత్త



డాక్టర్ గోపీనాథ్ గండికోట సాంస్కృతిక మహోత్సవాలు నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయాలు, ప్రాచీన కలలు గురించి తెలుసుకోవచ్చు అన్నారు. డాక్టర్ శ్రీరంగాచార్యులు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని, కళలు, ప్రాచీన నిర్మాణాలు , రాజుల యొక్క పరిపాలన విషయాలు, తెలుసుకోవచ్చు అన్నారు. నంద్యాల గణిత శాస్త్ర అధ్యాపకులు,రచయిత ఎం.ఎండి.రఫీ ప్రసంగిస్తూ కాకతీయుల పరిపాలన, మాధవాలయము, ఇస్లామిక్ నిర్మాణాలు విశ్లేషణాత్మకంగా వివరించారు. అంతేకాక పర్యాటక క్షేత్రము -అందమైన గండికోటలి. కవితా శీర్షికను సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు, కవులు, రచయితలు, చరిత్రకారులు అరలించేటట్లు కవితను




వినిపించారు. గండికోట సాంస్కృతిక పురస్కరించుకొని ఎం.ఎండి. రఫీ ని శాలువా, మెమొంటో, సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు రఫీ ని అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, దీవి హైగ్రీవాచార్యులు, అబ్దుల్ సమద్, ముర్తుజా, శ్రీనివాసమూర్తి, డాక్టర్ కిషోర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, అభిమానులు. అభినందించారు.

# ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనముగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా జాతీయ జెండాకు వందనం గావించి, హాజరైన మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సైనికుల మధ్య గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం తనకు ఎంతో గర్వంగా, అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి గారు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో సేవలందిస్తున్న సైనికుల త్యాగాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించగలుగుతున్నారని అన్నారు. పొరుగు దేశాల కుట్రల మధ్య కూడా దేశాన్ని కాపాడుతున్న సైనికులకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుని బాధ్యత అని స్పష్టం చేశారు. మాజీ సైనికుల సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూసే బాధ్యత తమదేనని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నంద్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# గాజులపల్లె మదరసాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మదరసా ఏ హయాతుల్ ఇస్లాం ఆవరణలో గణతంత్రం వేడుకలు మౌలానా అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేశారు.అనంతరం విద్యార్థులు జాతీయగీతం ఆలపించారు. ఆయన మాట్లాడుతూ.. భారత దేశం స్వాతంత్ర పోరాటంలో మహనీయులు, ముస్లింపెద్దలు ఎంతో మంది ప్రజల త్యాగం ఉందన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మౌలానలు ఉమ్మర్ రషాది, మహమ్మద్ ఫీర్దోస్, విద్యార్థులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

# నంద్యాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- పరేడ్ మైదానంలో వైభవంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు
- జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన గణతంత్ర వేడుకలు
- నంద్యాల పరేడ్ మైదానంలో దేశభక్తి సందడి అలరించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

సోమవారం ఉదయం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరేడ్ మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్రీయ సెల్యూట్ స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్‌తో కలిసి పరేడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్లాటూన్లు క్రమశిక్షణతో మార్చ్‌పాస్ట్ నిర్వహించాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ఉప్పర వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సురేష్ కుమార్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు నరహరి విశ్వనాథ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా స్థాయి అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాభివృద్ధిపై గణతంత్ర సందేశం అందించారు. 2025 రబీ సీజన్‌లో సాధారణంగా సాగు చేయాల్సిన 1 లక్షా 73 వేల హెక్టార్లకు గాను, రైతులు ఇప్పటివరకు 1 లక్షా 76 వేల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అన్నదాత సుఖీభవ  పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,06,052 మంది రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.280 కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. 2025 రబీ సీజన్‌లో బ్యాంకుల ద్వారా 1,25,650 మంది రైతులకు రూ.1,920 కోట్ల మేర పంట రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే ఈ ఏడాది అదనంగా 65 వేల హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచగలిగామని అన్నారు. జిల్లాలో 48,250 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగుచేస్తూ 14.27 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నామని, ఈ ఏడాది అదనంగా 9 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగును విస్తరించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 7 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చేపల ఉత్పత్తి రంగంలో ఈ ఏడాది 40 వేల మెట్రిక్ టన్నుల నుండి 61 వేల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తిని పెంచగలిగామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి గత ఖరీఫ్‌లో 5,98,779 ఎకరాలకు సాగునీరు అందించగా, ఈ రబీ సీజన్‌లో 1,92,263 ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వివరించారు. జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి సరఫరా కోసం రూ.110 కోట్లతో చేపట్టిన 420 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలోని 3,14,118 మంది విద్యార్థుల తల్లులు, సంరక్షకుల బ్యాంకు ఖాతాల్లో లబ్ధిని జమ చేసినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద 58 లక్షల పని దినాల లక్ష్యంతో ఇప్పటివరకు 53.42 లక్షల పని దినాలు కల్పించి రూ.140 కోట్లను వేతనాల రూపంలో చెల్లించినట్లు తెలిపారు. పరిశ్రమల శాఖ ద్వారా రూ.259 కోట్ల పెట్టుబడితో 3,870 సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసి 17,601 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 19,226 మంది గర్భిణీలు, బాలింతలు, 80,832 మంది చిన్నారులకు సంపూర్ణ పోషణ పథకం కింద పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. దీపం పథకం కింద నాలుగు విడతలుగా 12,09,270 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.100.40 కోట్లను నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.825 కోట్లతో 246 రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో ఉపాధి కల్పనలో భాగంగా 60 జాబ్ మేళాలు నిర్వహించి 5,285 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రూ.108.24 కోట్ల వ్యయంతో 52,475 మందికి శస్త్ర చికిత్సలు అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2,13,630 మందికి ప్రతినెల రూ.92.41 కోట్లను 1వ తేదీన పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,025 కోట్ల అంచనాతో మంజూరైన 56,957 గృహాల్లో 33,564 గృహాల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం సెయింట్ జోసెఫ్ ఎయిడెడ్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, నెరవాడ బీసీ వెల్ఫేర్, గురు రాజా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు, గేయాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్ఓ తదితర జిల్లా అధికారులు సందర్శించారు. స్టాళ్లలో జిల్లా ఉద్యానవన శాఖకు మొదటి బహుమతి, డీఆర్‌డీఏకు రెండవ బహుమతి, మెప్మాకు మూడవ బహుమతి లభించాయి. శకటాల ప్రదర్శనలో నంద్యాల మున్సిపాలిటీకి మొదటి బహుమతి, శ్రీశైలం దేవస్థానానికి రెండవ బహుమతి, రోడ్డు రవాణా శాఖకు మూడవ బహుమతి లభించాయి. ఆర్‌డబ్ల్యూఎస్, పీఓఐటీడీఏ శాఖలు కన్సోలేషన్ బహుమతులు పొందాయి.

# కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ చేసిన డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

77వ భారతదేశ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని, సోమవారం కళారాధన, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం,ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయం వద్ద ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి, కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి, క్రీడల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి అన్ని సంస్థలు తమ కృషిని కొనసాగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం. పి. వి.



రమణయ్య, ఉపాధ్యక్షులు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి రామలింగం,సంయుక్త కార్యదర్శి మధు కుమార్, కార్యవర్గ సభ్యులు చలపతి, దుర్గారావు,శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్ మల్లేష్,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజా చక్రవర్తి,కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, రామయ్య,



కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, సూర్య,దివ్యాంగులు, కళారాధన సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి: సీపీఎం



మహానంది, పల్లె వెలుగు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని సీపీఎం పార్టీ జిల్లా  కార్యదర్శి వర్గ సభ్యులు  ఎం నరసింహ నాయక్, మండల నాయకులు కోటకొండ భాష, వి మద్దిలేటిలు పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సుందరయ్య నగర్ లో పని హక్కును కాపాడుకుంటాం, కొత్త చట్టం వలన రాష్ట్రానికి భారం, కార్పొరేట్లకు లాభం, ఇంటింటికి ఉపాధి తదితర నినాదాలతో రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన జిరామ్‌జి పథకం వలన పని గ్యారెంటీ ఉండదని, ఈ చట్టం వలన వలసలు పెరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కావలసిన నిరుద్యోగాన్ని పెంచి పోషించడానికి ఈ కొత్త పథకం తీసుకొచ్చారని విమర్శించారు. వందరోజుల పని దినాలను 200 వందల రోజులకు పెంచాలని, రోజు వేతనం 600 ఇవ్వాలన్నారు. జిల్లాలో సిపిఎం పార్టీ ఇంటింటి తిరిగి ఉపాధి పనిలో ఉన్న లోపాలు నష్టాలు గురించి ప్రచారం చేసి  ఉపాధి కూలీలు, పేద రైతులు ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజానీకాన్ని చేతనం పరుస్తూ జి రామ్ జి బిల్లును వెనుక తీసుకున్నంత వరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమణ, మహేంద్ర, నాగార్జున నాయక్, మద్దిలేటి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవమును ఘంగంగా జరుపుకున్న బాల అకాడమి విద్యాసంస్థలు





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక బాలకాడమీ పాఠశాలలో  77వ గణతంత్ర దినోత్సవమును ఘనంగా చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ జి ఎం వి రవీంద్ర నాథ్ , కరస్పాండెంట్  మాధవీలత ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మనమంతా భారతీయులుగా గర్వించదిగిన రోజు. ఈ రోజు మన రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజు ప్రతిసంవత్సరము 1950, జనవరి 26వ తేదిన గణతంత్ర దినోత్సవమును మనమంతా జరుపుకోవడము జరుగుచున్నది. మన రాజ్యాంగం యొక్క విశిష్ఠతను, ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యేలా చక్కగా తెలియజేసి, అందరికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు దేశభక్తి పాటలతో, నృత్యాలతో, ఉపన్యాసాలతో తమ దైన శైలితో అందరికి అబ్బురపరిచారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
మంగళవారం 27-01-2026

## పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఘనముగా గణతంత్ర దినోత్సవ వేడుక





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**
నంద్యాల పట్టణంలోని స్థానిక 21వ వార్డు బొగ్గులైన్ పురపాలక ప్రాథమిక పాఠశాల నందు రిపబ్లిక్ డే వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 21వ వార్డు కౌన్సిలర్ చెరుకు శ్రీదేవి పాల్గొన్నారు. పిల్లలలో దేశభక్తిని పెంపొందించే విధంగా స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు రిపబ్లిక్ డే పురస్కరించుకొని పిల్లలకు జరిపిన ఆటపాటలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమానికి 21 వ వార్డు టిడిపి ఇంచార్జ్ చెరుకు జయప్రసాద్ బూత్ ఇన్చార్జ్ సాల్మన్,,శేఖర్ విజయానంద్,, నక్క విజయ్ కుమార్,,అక్బర్ ఖాన్ పాల్గొన్నారు.?

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మారుతీ నాయుడు



**ఆదోని (పల్లె వెలుగు):**
77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేసిన మారుతి నాయుడు. ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలోని మున్సిపల్ హై స్కూల్ మరియు నెహ్రూ మెమోరియల్ మరియు దొడ్డనకేరి గ్రామంలో ఉన్నటువంటి పట్టణంలోని రామ్ జల రోడ్డు లో గల భాష్యం స్కూల్ నందు హై స్కూల్‌లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు మారుతి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 3000 వేల మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థులందరూ ఉత్తీర్ణులై మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ఆదోని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, 26వ వార్డు ఇంచార్జ్ వెంకన్నపేట మల్లికార్జున దొడ్డనగిరి సర్పంచ్ పార్వతమ్మ మండల అధ్యక్షుడు శివప్ప వీరేంద్ర, వినయ్, ఉమేష్, లోకేష్‌లతో పాటు పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీవో శిశిరదీప్తి.**

**ఆదోని (పల్లె వెలుగు):**
స్థానిక నారాయణ పాఠశాలలో, ఈరోజు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మానికి రమేష్ కుమార్ మరియు ఆర్.టీ.ఓ శిశిరదీప్తి ముఖ్య అతిధులుగా పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టతను గురించి మాట్లాడారు."ముందుగా అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు."మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది మాత్రం 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం ఇది కేవలం ఒక పుస్తకం కాదు కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం అని విలువైన విషయాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యతలు కూడా దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం. శిశిరదీప్తి మాట్లాడుతూ మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెడతామని, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం. అందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని జై హింద్.. జై భారత్ అని నినాదం ఇచ్చారు ఈ కార్యక్రమములోఉపాధ్యని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని జయప్రదం చేసారు.

## దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలు మరువలేనివి







**జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
మన దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహానుభావాల త్యాగాలు మరువలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. సోమవారం 77, వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అటువంటి త్యాగమూర్తులను మనము మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు బాధ్యతగా తమ విధులు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో వినూత్నమైన, ఆదర్శనీయమైన సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. రాబోయే రోజులలో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని మనం చేసే ప్రతి కార్యక్రమం మన భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం

**నిర్వహించిన వందే మార్ట్ ( వి మార్ట్).**
**రక్తదాన శిబిరం ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ.**
**రక్తదానం చేసిన 40 మంది దాతలు.**







**పల్లె వెలుగు నంద్యాల.**
77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శ్రీనివాస్ నగర్ లో ఉన్న వందే మార్ట్ ( వి మార్ట్) ఆధ్వర్యంలో,వందే మార్ట్ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్రల నిర్వహణలో, విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాక ఆవిష్కరణతో పాటు రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమని నిర్వాహకులను అభినందించారు. వందే మార్ట్ నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్ర లు మాట్లాడుతూ తమ సూపర్ మార్కెట్ల వద్ద ప్రతి ఏటా స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించడంతోపాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తమ ఉద్యోగులు రక్తదానం చేస్తున్నామన్నారు. 2026 వ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకుని తమ వందే మార్ట్ సూపర్ మార్కెట్ లలో 5000 రూపాయల పైగా విలువ చేసే వంటగది వస్తువుల సెట్ 2026 రూపాయలకే ప్రజలకు అందించామని తెలిపారు. రక్తదాన శిబిరంలో 40 మంది దాతలు రక్తదానం చేశారు. వారికి పండ్లు, బ్లడ్ బ్యాంక్ తరఫున ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వందే మార్ట్ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్ర, భరత్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, ఎల్లారెడ్డి,విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రహమతుల్లా, రక్తదాన శిబిర నిర్వాహకులు దాదా నజీర్, సద్దాం, వందే మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడోని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీస్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆదోని (పల్లె వెలుగు):**
భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అడోని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీస్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,శ్రీ లోకేష్ మరియు డీడీఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశం కోసం అమరవీరులు చేసిన యాగాలను గుర్తు చేశారు.



మంగళవారం 27-01-2026

పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

GST No.37ACOFM5465G1Z1

RNI-APTEL/2012/46499



# గణతంత్ర దినోత్సవం రోజున రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







**దొర్నిపాడు జనవరి 26 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఆయా కార్యాలయాల అధికారులు జెండాను ఎగరవేసి వందన ఎస్వీకారం చేశారు, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ గోపవరం అమర్నాథ్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ సుభద్ర, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై శ్రీకాంత్ అదేవిధంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్దజాతీయ జెండానుఎగరవేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులు అందించిన రాజ్యాంగం వల్ల ,భారతదేశం సర్వసత్తాక, సార్వభౌమ ప్రజాస్వామ్య, గణతంత్ర, దేశంగా అవతరించింది అన్నారు, అలాంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును జాతీయ పండుగగ జరుపుకుంటున్నామన్నారు, మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ దేశాభివృద్ధిలో మేము బాగా స్వాములం అవుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ,ప్రతి పౌరుడు దేశ గౌరవాన్ని కాపాడే బాధ్యత, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం విలువలను నిలబెట్టాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ గణతంత్ర రాజ్యం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 26 :**

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిన రోజు జనవరి 26. 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికీ పరిపాలన 1935 నాటి భారత ప్రభుత్వ చట్ట ప్రకారం జరిగింది. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి రావడంతో భారతదేశ పరిపూర్ణ గణతంత్ర రాజ్యాంగ మారిపోయింది. సందర్భంగా ప్రతి ఏడాది జనవరి 26న ప్రభుత్వ అధికార యంత్రాంగం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ వస్తుంది. ఈ కోవలోనే బండి ఆత్మకూరు మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలకు సంబంధించిన అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పండుగ స్థాయిలో వేడుకలను నిర్వహించారు. బండి ఆత్మకూర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతమ్మ పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్మోహన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గాయత్రి విద్యుత్ ట్రాన్స్కో కార్యాలయంలో ఏఈ కంబగిరి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆబుదుర్ రఫీ , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి భావన రెడ్డి,నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారు లు దినేష్ బాబు హేమంతా సమీరా,కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపల్ దాక్షాయని, అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, ఖాసీం నాయక్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, తో పాటు ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అధికారులు చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి అధికారులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకటరాముడు, బండి ఆత్మకూర్ దేవాలయాల గ్రూపుల నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఎస్ఐ జగన్మోహన్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ జిల్లా ఎస్పీల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. భోజనం గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తున్న రామకృష్ణ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని ఆయా శాఖలకు చెందిన అధికారులు అభినందించారు.

# బాపూజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఘనముగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండల పరిధిలోని బాపూజీ నగర్ మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఆర్మీ సైనికులు శేషి రెడ్డి, సుందర్రావులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని అందరూ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండి భారత రాజ్యాంగాన్ని అనుసరించి భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కుల మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాతో పాటు ఉపాధ్యాయులు ప్రసాద్, మహాలక్ష్మి, రమాదేవి విద్యా కమిటీ చైర్మన్ సునీత విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మాజీ సైనికులు పాఠశాలకు 12 కుర్చీలు విరాళం ఇచ్చారని వారికి బిజెపి నాయకులు గురుబ్రహ్మం కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైకాపా రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా 'కాటసాని శివ నరసింహారెడ్డి': పాణ్యంలో మిన్నంటిన సంబరాలు!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కాటసాని శివ నరసింహారెడ్డి నియమితులవడంతో పాణ్యం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంపై యువత మరియు పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.గజమాలతో ఘన సత్కారం:నియామక ప్రకటన వెలువడిన వెంటనే పాణ్యం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాటసాని అభిమానులు భారీ సంఖ్యలో కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి నివాసానికి తరలివచ్చారు. శివ నరసింహారెడ్డి కలిసి, గజమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాణసంచా కాల్చుతూ, నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తించారు.యువతకు అండగా ఉంటాం:ఈ సందర్భంగా శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పాణ్యం గడ్డపై తనను అభిమానించి ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేసి, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, స్థానిక సంస్థల ప్రతినిధులు మరియు వందలాది మంది అభిమానులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.





# ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న ఎస్ ఐ సీసీ నాగార్జున రెడ్డి



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల**

నంద్యాల జిల్లా గడివేముల స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై నాగార్జున రెడ్డి ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్నారు. జనవరి 26, తేదీన 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో పోలీస్ వీధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ( ఎస్ఐ) నాగార్జున రెడ్డి కి జిల్లా కలెక్టర్ రాజకుమారి గానియా( ఐఏఎస్ ), జిల్లా ఎస్పీ సునీల్ షారన్ ( ఐపీఎస్ ) జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం, అవార్డు అందుకున్న ఎస్ నాగార్జున రెడ్డి.ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ఎస్ ఐ నాగార్జున రెడ్డి పై అధికారు తమ సిబ్బంది,స్థానికులు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ అధికారులుగా ఎంపీడీవోగసావిత్రి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ లకు ప్రశంసా పత్రం





**దొర్నిపాడు జనవరి 26 పల్లె వెలుగు న్యూస్**

నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న సావిత్రి ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియలకు,ఘనత దినోత్సవ రోజున ఉత్తమ అధికారులుగా కలెక్టర్ రాజకుమారి గనియ, ఎస్పీ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ల సమక్షంలో వారిచేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు, విధుల పట్ల అంకితభావంతో పని చేసి, ప్రజల అధికారుల మన్న నలు పొంది పేరు తెచ్చుకున్నందుకు గుర్తింపుగా ఆమెకు ప్రభుత్వం ఈ పత్రాన్ని అందజేసింది, ఎంపీడీవో సావిత్రి సుప్రియలు మాట్లాడుతూ ప్రభుత్వంమాసేవలను గుర్తించిప్రశంస పత్రాన్ని అందజేసిన అధికారులకు కృతజ్ఞత లు తెలుపుచున్నామన్నారు.

# ఎస్సై కి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

**పాణ్యం జనవరి 26 పల్లె వెలుగు :**



మండలంలో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర కుమార్ రెడ్డి కి పోలీస్ ఉత్తమ సేవా ప్రశంసా పత్రం లభించింది.సోమవారం నంద్యాల పరేడ్ మైదానంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్సైకి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.ఎస్సైగా నరేంద్ర కుమార్ రెడ్డి పాణ్యం లో పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విధి నిర్వహణ లోనే కాకుండా మండలంలో శాంతి భద్రతతో పాటు గత నాలుగు ఏళ్ల క్రితం పెండింగ్ లో ఉన్న ఫోక్సో కేసు,డెకాటి దొంగతనాల కేసుల పరిష్కారం తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డిని అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు.ఎస్సై సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించడం పట్ల మండలంలోని గ్రామ పెద్దలు,ప్రజలు,పోలీస్ సిబ్బంది ఎస్సై ని అభినందించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 27-01-2026

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణం వందే మార్ట్ వారు విజయ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డా రవి కృష్ణ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వందే మార్ట్ యాజమాన్యం మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. మా కస్టమర్లు మరియు స్టాఫ్ రక్తదానం చేయడం చాలా గొప్ప విషయం. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నాం అని తెలిపారు. డా రవి కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేయడంలో విజయ బ్లడ్ బ్యాంక్ ముందుంటుంది. అలాగే వందే మార్ట్ వారికి ప్రత్యేక అభినందలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వందే మార్ట్ డైరెక్టర్లు జి భారత్ కుమార్ రెడ్డి,ఈ రాఘవేంద్ర, ఎన్ మల్లికార్జున రెడ్డి, ఎల్లారెడ్డి, గణేష్ రెడ్డి,మరియు విజయ బ్లడ్ బ్యాంక్ ఎం డి రహమతుల్లా, మేనేజర్ నజీర్ (కత్తి )కిరణ్ రెడ్డి, దాదాభాయ్,సద్దాం, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరాటే మాభాష తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పూర్వ విద్యార్థుల సేవాభావం

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ :-



కొలిమిగుండ్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. 2001 నుంచి 2007 సంవత్సరాల మధ్య ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ చదువు పుట్టిన గడ్డకు కృతజ్ఞతగా చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు పలకలు, మిఠాయిలు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియగా ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చదువుపై మరింత ఉత్సాహాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కొలిమిగుండ్ల మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అబ్దుల్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.పూర్వ విద్యార్థుల సేవా మనసును ఎంఈఓ అబ్దుల్ ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి ఇదే విధంగా సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సుంకన్న, లక్ష్మి, అంజనమ్మ, పూర్వ విద్యార్థులు శ్రీరాములు, వడ్డే మహేష్, శ్రీకాంత్ రెడ్డి, బాలన్న, భీమా, తిరుమలేష్, మహేష్, సుబ్బన్న, విష్ణు నారాయణ, వెంకటేష్, పెనుగొండ అర్జున్ మొదలగువారు, గ్రామంలో ప్రశంసలు అందుకుంటూ, పూర్వ విద్యార్థులు,పాఠశాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచింది.

# మండల వెలుగు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలం వెలుగు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఏపిఎం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరము( జెండాను) త్రివర్ణ పథకమును ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందపరచిన హక్కుల పై, స్వతంత్ర స్వేచ్ఛ మొదలగు వాటిపై పలు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఎన్ చెన్నయ్య,మహబూబీ , చెన్నయ్య అకౌంటెంట్ సరస్వతి వివోఏలు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





నంద్యాల బ్యూరో. జనవరి 26 (పల్లె వెలుగు):

గణతంత్ర దినోత్సవం వేడుకల్లో హెచ్ ఎమ్ లక్ష్మణ్ నాయక్ జండా ఎగురవేసి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆయనను ఒక వర్గానికే పరిమితం చేయడం దురదృష్టకరమని అణచివేతకు, అసమానతకు గురయ్యే వారందరికోసం పోరాడిన యోదుడని కొనియాడారు. పాఠశాల విద్యార్థులకు రాయమాల్పురం మాజీ సర్పంచ్ చంద్రమౌళీశ్వర రెడ్డి నోటు పుస్తకాలు గిఫ్ట్ అందించారు.కారక్రమం అనంతరం పాఠశాల అభివృద్ధికి పాటుపడిన మండల అధ్యక్షులు శెట్టి ప్రభాకర్, బీసీ సెల్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బకాశన్న కి, గోల్డ్ స్మిత్ నంద్యాల రమేష్ కి,కరిమద్దెల నీటి సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి కి సన్మానం చేయడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ అనంతలక్ష్మి, సుజాత, ఓబయ్య, సత్యవతమ్మ పాటుగా గ్రామ ప్రజలు, పెద్దలు ఛైర్మెన్ పిడతల శేషు సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపా రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా 'కాటసాని శివ నరసింహారెడ్డి': నిరుద్యోగుల పక్షాన పోరాడుతామని కూటమి ప్రభుత్వంపై ధ్వజం!









పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులుగా కాటసాని శివ నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాయి. నంద్యాల జిల్లా వైకాపా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి నివాసానికి యువత, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. శివ నరసింహారెడ్డి గజమాలతో ఘనంగా సత్కరించి, బాణసంచా కాల్చి తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. అధిష్టానానికి కృతజ్ఞతలు: ఈ సందర్భంగా కాటసాని శివ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ భారీ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై నిప్పులు: అనంతరం ఆయన కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా నిరుద్యోగులను నిలువునా మోసం చేశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కాలయాపన చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత సమస్యలపై పోరాటమే లక్ష్యం: రాబోయే రోజుల్లో యువత సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగ అవకాశాల సాధన కోసం కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరాటాలు చేస్తానని శివ నరసింహారెడ్డి స్పష్టం చేశారు. మళ్ళీ జగన్ అన్న పాలన రావాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్టీసీ బస్సును నడిపిన మహిళ



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బస్ డ్రైవింగ్ లో శిక్షణ పొందిన తొలి ఎస్సీ మహిళ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రధాన మంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ్ యోజన పథకం కింద ఎస్సీ యువతకు అందిస్తున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణలో భాగంగా, రాష్ట్రం లోనే హెవీ వెహికల్ డ్రైవింగ్‌లో మొట్టమొదటిగా శిక్షణ పొందిన ఎస్సీ మహిళ కర్నూలు నగరానికి చెందిన విశ్వ వాణి. ఈ శిక్షణ లో 20 మంది పాల్గొనగా విశ్వ వాణి ఒక్కటే మహిళ. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రదర్శించిన శకటాల్లో బస్ డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన ఎస్సీ మహిళ స్వయంగా బస్సును నడుపుకుంటూ రావడం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విశ్వవాణిని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందచేశారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో దేశభక్తి చాటి చెప్పిన స్టేషన్ సీఐ మద్దినేని రమేష్ బాబు

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు కొలిమిగుండ్ల మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈరోజు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్టేషన్ సీఐ మద్దినేని రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మద్దినేని రమేష్ బాబు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.పోలీసులు ప్రజలకు రక్షణగా నిలవడమే కాకుండా, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటమే తమ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, దేశభక్తి భావనను జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## లోకాయుక్త కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం లోకాయుక్త సంస్థ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప లోకాయుక్త పి. రజినీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం గావించారు.ఈ సందర్భంగా పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించిన ఉప లోకాయుక్త , భారత రాజ్యాంగం దేశానికి ఇచ్చిన విలువలు, హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ప్రతీకగా నిలుస్తుందని, నైతిక విలువలు, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోకాయుక్త సంస్థ రిజిస్ట్రార్ టి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ (ఇన్వెస్టిగేషన్) ఐ.జి.పి. శ్రీ వెంకట రమణ రెడ్డి, డైరెక్టర్ (లీగల్) టి. మురళి మోహన్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. వేడుకలు జాతీయ గీతంతో ముగిశాయి.

## ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్, కమాండెంట్ దీపికా పాటిల్







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కర్నూలు జిల్లా పోలీసు బాస్ క్యాంపు కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మరియు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ సంయుక్తంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకారం: పతాకావిష్కరణ అనంతరం ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటంలో పోలీసు వ్యవస్థ పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొన్న అధికారులు: ఈ వేడుకల్లో స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, మధుసుధన్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, హనుమంతయ్య, రంగయ్యలతో పాటు స్పెషల్ బ్రాంచ్ మరియు క్యాంపు కార్యాలయ సిబ్బంది



పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో క్యాంపు కార్యాలయ ప్రాంగణం మారుమోగింది.

## ఘనంగా కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్.



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి మిఠాయిలు పంచారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ రత్న ప్రకాష్, లైజనింగ్ ఆఫీసర్ తిక్కస్వామి, డిఐజి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మల సత్రం వద్ద ఉన్న పి ఎస్ సి & కె.వి.ఎస్.సి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా దివ్యాంగుల హక్కుల సాధనే ధ్యేయంగా వికలాంగుల సంక్షేమమే లక్ష్యంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపి (డి ఆర్ డబ్ల్యు ఏ/ఏ పి) స్థాపించి దివ్యాంగులకు ప్రభుత్వం మరియు దాతల సహకారంతో సహాయ సహకారాలు అందిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి వికలాంగులకు వచ్చేస్తున్న సేవలకు కలెక్టర్ & మెజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి రాజకుమారి గనియా , జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ , జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించడం జరిగినది.



## ఉత్తమ ఉద్యోగిగా ఎం.పి.హెచ్.ఎస్. మాధవ రాజు: కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఎం.పి.హెచ్.ఎస్. (పూ్రూ) మాధవ రాజు 'బెస్ట్ కాంపిటీషన్' అవార్డును అందుకున్నారు. వైద్య సేవల్లో మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ఆయన కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా "ఉత్తమ ఉద్యోగి" పురస్కారాన్ని ప్రధానం చేశారు. కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టీ నర్సమ్మ గారు మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి (నూణ) మేడం చేతుల మీదుగా మాధవ రాజు ఈ గౌరవాన్ని అందుకున్నారు. కృతజ్ఞతలు తెలిపిన మాధవ రాజు: అవార్డు స్వీకరించిన అనంతరం మాధవ రాజు మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన ప్రిన్సిపాల్ చిట్టీ నర్సమ్మ గారికి, హెచ్.ఓ.డి గారికి మరియు తోటి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా ఆరోగ్య సేవలో అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ వైద్యులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొని మాధవ రాజును అభినందించారు.?

## మహానంది మండలంలో రెపరెపలాడిన మువ్వెన్నెల పతాకాలు

ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి. రమాదేవి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, జెండా వందనం చేశారు.ఎంతోమంది త్యాగాల ఫలితమే, మనకు స్వతంత్రం సిద్ధించిందిన్నారు. వాళ్ళ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని, మహానంది పోలీస్ స్టేషన్లో



ఎస్ఐ.ఎన్ రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, మహానంది దేవస్థానంలో ఈవో శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో మహమ్మద్ దౌలా,మసీదుపురం గ్రామంలో మాజీ సర్పంచ్ నరాల జయచంద్ర రెడ్డి, గాజుల పల్లెలోని క్రీస్తు జ్యోతి పాఠశాలలో కరస్పాండెంట్ సిదీన్ సాముయేల్, శివరామకృష్ణ విద్యాలయంలో కరస్పాండెంట్ మల్లెల శీను పాల్గొని,జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు.

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1 RNI-APTEL/2012/46499

మంగళవారం 27-01-2026


## రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాడి రైతుగా డాక్టర్ శేష ఫణికి అవార్డు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన డాక్టర్ శేష ఫణికి ఉత్తమ పాడి రైతుగా అవార్డు అందుకున్నారు. సోమవారం గుంటూరులో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ ఎల్ డిఏ సీఈవో ఎం. శ్రీనివాసరావు రాష్ట్రస్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్ ఉత్తమ పాడి రైతుగా ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. డాక్టర్ శేష ఫణి మాట్లాడుతూ.. మహానంది మండలం గోపవరం గ్రామంలో శివ ఫార్మ్యాన్స్ స్థాపించి ఆర్గానిక్ ఫార్మింగ్ చేస్తూ పంటలు, పశు పోషణ చేస్తున్న ఆయనకు ఈ అవార్డు లభించిందని తెలిపారు.

## నేడు మండలంలో సర్వసభ్య సమావేశం

**గూడూరు పల్లెవెలుగు జనవరి 26**

గూడూరు మండలంలో మంగళవారం (నేడు) మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నారని ఎంపీడీఓ తెలిపారు. ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమగు ఈసమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారు లు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీ టీసీ సభ్యులు,వర్డు సభ్యులు తప్పక పాల్గొని విజయ వంతం చేయాలనీ ఎంపీడీఓ సూచించారు.

## గణతంత్ర దినోత్సవం రెపరెపలాడిన జాతీయ జెండా





**గూడూరు పల్లెవెలుగు జనవరి 26**

గూడూరు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేష్ నాయక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజకులయప్ప సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్ బాబు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలను కాపాడుతూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## నిత్యాన్నదాన పథకానికి కూరగాయలు విరాళం





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు కూరగాయలు విరాళంగా అందజేసినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఈవో మాట్లాడుతూ.. కర్నూలు మార్కెట్ యార్డ్ హోల్సేల్ కూరగాయల వ్యాపారులు మధు, గిరి, ప్రసాద్ లు సుమారు 1500 వందల కేజీల కూరగాయలను అందజేసినట్లు తెలిపారు.ప్రతినెల కూరగాయలను వారు అందజేస్తామని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.నిత్యాన్నదాన పథకానికి దాతలు సంపూర్ణ సహకారాలు అందించాలని కోరారు.

## బండ్ల గణేష్ 'సంకల్ప యాత్ర'కు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సంఘీభావం: కర్నూలు రింగ్ రోడ్డు వద్ద ఘన స్వాగతం!





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన 'సంకల్ప పాదయాత్ర' సోమవారం కర్నూలు నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా కర్నూలు రింగ్ రోడ్డు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మరియు క్లస్టర్ ఇన్‌చార్జ్ జనార్ధన్ ఆచారి యాత్రకు ఘన స్వాగతం పలికి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ముఖ్యమంత్రి క్షేమం కోరుతూ సాగుతున్న యాత్ర: గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ బండ్ల గణేష్ నాడు ప్రకటించిన విధంగానే ఈ సంకల్ప యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. ఒక ఉన్నతమైన ఆశయంతో, ముఖ్యమంత్రి పట్ల కృతజ్ఞతతో బండ్ల గణేష్ చేస్తున్న ఈ పాదయాత్ర అభినందనీయమని కొనియాడారు. కార్యకర్తల కోలాహలం: ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌చార్జ్ సుతారు రాఘవేంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్‌లు ఖాదర్ వలి, లక్ష్మీ నారాయణ, మరియు సీనియర్ కార్యకర్త ఇమ్మనియేల్ పాల్గొని బండ్ల గణేష్‌తో కలిసి నడిచారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఈ యాత్ర విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. యాత్ర సాగుతున్నంత సేపు కార్యకర్తల నినాదాలతో రింగ్ రోడ్డు ప్రాంతం మార్మోగింది.

## కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

జిల్లా కలెక్టర్ మరియు కర్నూలు ఎస్పీ కలిసి పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ గారు సందేశాన్ని చదివి వినిపించారు.స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం చేశారు. విధులలో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్పన్న ఆదేశాల మేరకు ఆదోని జనసేన పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదోని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీమతి పి.ఎస్. పార్వతమ్మ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రేణువర్మ, ఎం.పులి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన మహత్తర గ్రంథమని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు దేశానికి దిశానిర్దేశకమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ రాజేశ్వరి తో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాజుల రాజశేఖర్, పి.ఎస్. జయరాం, రమణ, చిరుత రాజశేఖర్, శ్యామ్, మంచాలే రాజు, వెంకటేష్, ప్రకాష్, ఉరుకుంద రాజు, శ్రీను, నామాల శ్రీకాంత్, విజయ్, సాయి, రాజేష్, గౌస్, ఇమ్రాన్ కరీం, వీరేష్, వలీ భాష తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల తహసిల్దార్ కు ఉత్తమ పురస్కారం

**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (జనవరి 26):-**

బేతంచర్ల తహసీల్దార్ విధులను సక్రమంగా నిర్వహించి ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ఎమ్మార్వో గా ప్రకటించిచారు. సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నంద్యాల ఎస్పీ సునీల్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతులమీదుగా ఉత్తమ పురస్కారం ను అందుకున్నారు.ఆమెను తహసిల్దార్ సిబ్బంది అభినందించారు.



మంగళవారం 27-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



## గడివేముల కేజీవీబీ,ఆదర్శ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పల్లె వెలుగు దినపత్రిక**

గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం కేజీవీబి మరియు ఆదర్శ పాఠశాలలో 2026 జనవరి 26తేదీన 77గణతంత్ర వేడుక లను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, కేజీవీబీ ప్రిన్సిపల్ రూబియ ఆఫ్రిన్, మేడం వారు మాట్లాడుతూ మన దేశానికి అత్యంత గర్వకారణమైన రోజు. 1950 జనవరి 26న మన భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో, భారత్ ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించింది.మన రాజ్యాంగం మనకు మూల హక్కులు మాత్రమే కాదు, మూల కర్తవ్యాలను కూడా నేర్పింది.దేశ జెండాను గౌరవించడం, రాజ్యాంగాన్ని పాటించడం, పర్యావరణాన్నికాపాడడం,సామరస్యంగా జీవించడం ప్రతి భారత పౌరుని బాధ్యత.గణతంత్ర దినోత్సవం అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.ఇది మనకు దేశం కోసం బాధ్యతగా పనిచేయాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని గుర్తు చేస్తుందఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ మేడం, కేజీవిబి ప్రిన్సిపల్ రూబియా ఆఫ్రిన్ మేడం మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పి ప్రత్యేక పూజలు



**పాణ్యం జనవరి 26 పల్లె వెలుగు :**
మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉమ్మడి జిల్లాల విజిలెన్స్ ఎస్పి చౌడేశ్వరి మాఘ మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకృష్ణ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆశీర్వ మంటపము నందు స్వామివారి కంకణ ధారణ, శాలువాలు,శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి,వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం






**పోరుమామిళ్ల జనవరి 26 ( పల్లె వెలుగు)**
వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఎంతో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ గారు అతిధిగా విచ్చేసి, ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని మన దేశము, రాజ్యాంగము ఎంతో అత్యున్నతమైనవి అని, బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన మనం ఈ దేశాన్ని ప్రజాస్వామ్యంగా మనకు మనమే పరిపాలించుకోవడానికి భారత రాజ్యాంగాన్ని రాసుకున్నాము. భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజున ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము. కావున పిల్లలు బాగా చదివి భవిష్యత్తులో దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి హక్కులను కాపాడుకుంటూ వారి బాధ్యతలు నిర్వర్థిశీచాలి, పిల్లలు ఇప్పటినుండే బాధ్యతగా చదివితే గొప్ప పౌరులుగా తయారవుతారని అదే మన స్వాతంత్ర సమరయోధుల ఆశయమని తెలిపారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తి మన జాతీయ గేయం “వందేమాతరం“ 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరుమామిళ్ల పట్టణ ప్రజలలోని దేశభక్తిని పెంపొందించి,అవగాహనపరుచుటకు విద్యార్థులు చీజజ తో ఉపాధ్యాయులు అనేక దేశభక్తి గీతాలతో, నినాదాలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,శకటం తో “వందేమాతరం రాలిని“ పట్టణం లోని అంబెడ్కర్ సర్కిల్ నుండి ప్రారంభించి పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణం లోని ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. దీనిలో భాగంగా పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు గారు మరియు సీ,బీ,ఎస్,ఈ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నమిత గారు అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



**బి కోడూరు జనవరి 26 (పల్లె వెలుగు)**
బికోడూర్ మండలం పాయలకుంట్ల గ్రామ రైతుసేవ కేంద్రం లో రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొని , చీణూ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు అందరు వినియోగించుకోవాలని , వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన పొందే విధంగా సహకరించాలని కోరారు . ఇందులో అగ్రికల్చర్ అసిస్టెంట్ తాసిన్ గారు , రైతులు , బీజేపీ నాయకులు రవిచంద్ర , నాగేంద్ర , రామసుబ్బారెడ్డి , ఝవీజ డైరెక్టర్ ప్రతాప్ , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు








**నంద్యాల బ్యూరో జనవరి 26 (పల్లె వెలుగు ):**
శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండాను కళాశాల చైర్మన్ డా. యం. శాంతిరాముడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్య విలువలను విద్యార్థులు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలు విద్యార్థులలో పెంపొందించాలని సూచించారు.ఈ గర్వకారణమైన సందర్భంలో, ఉపాధ్యాయుల ప్రాధాన్యతను ప్రత్యేకంగా గుర్తు చేయదలుచుకున్నాను.ఉపాధ్యాయులే నిజమైన అర్థంలో భారతదేశానికి పునాదిస్థంభాలు. వారు యువ మనసులను తీర్చిదిద్దుతారు, వ్యక్తిత్వాన్ని నిర్మిస్తారు, విలువలను పెంపొందిస్తారు.ఉపాధ్యాయులను గౌరవించి, వారికి శక్తినిచ్చినప్పుడే ఒక దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో, ఉపాధ్యాయులను మేము దేశ నిర్మాతలుగా భావిస్తాము. వారి మార్గదర్శకత్వం, అంకితభావం భవిష్యత్ తరాలకు వెలుగునిచ్చే దీపాలవంటివి.భారతదేశం ప్రాచీన జ్ఞానం, సంపన్న వారసత్వానికి నిలయం. వేదాలు భారతదేశానికి లభించిన దైవిక వరం. అవి మానవాళికి శాశ్వతమైన జ్ఞానాన్ని అందిస్తూ, సత్యం, క్రమశిక్షణ, సామరస్యం మరియు జ్ఞానానికి గౌరవం వంటి విలువలను మనకు బోధిస్తాయి. వేల సంవత్సరాలుగా ఈ ఆధ్యాత్మిక, బౌద్ధిక వారసత్వం మన సంస్కృతిని దిశానిర్దేశం చేస్తూ, ఈరోజు కూడా ప్రపంచాన్ని ప్రేరేపిస్తోంది.ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు.దేశానికి ఉపయోగపడే నైపుణ్యాలను పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జనవరి 26):-**



బేతంచెర్ల పట్టణంలోని అయ్యాల చెరువులోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది. అనంతరం పిల్లలకు కూల్ డ్రిక్ బాటిల్స్ మరియు బిస్కెట్స్ పంపిణి చేయడం జరిగింది. క్లబ్ మెంబర్స్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలన్నారు స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస,శాంతి,సంఘీభావం,సార్వత్రిక సార్వభ్రోమత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని వివరించారు.కార్యక్రమానికి వాసవి క్లబ్ ప్రసిడెంట్ ఎ. వెంకటరమణ, సెక్రెటరీ ఈ. మధు, ట్రెజరర్ బి. జెగన్ కుమార్ స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
మంగళవారం 27-01-2026

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భవనాశి నాగ మహేష్ సౌజన్యంతో విద్యార్థులకు 120 బహుమతుల పంపిణీ.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సంజీవనగర్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు అధ్యక్షతన జరిగిన వేడుకలలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు జాతీయ పతాకావిష్కరణ చేసి పతాక వందనం చేశారు. రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు భవనాశి శ్రీరామ మూర్తి జ్ఞాపకార్థం భవనాశి నాగ మహేష్ సౌజన్యంతో 120 బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, బహుమతుల దాత భవనాశి నాగ మహేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, మహేశ్వర రెడ్డి, కశెట్టి చంద్రశేఖర్, పోసిన సుబ్బారావు,కూరా ప్రసాద్, మామిళ్ల నాగరాజు, కన్నయ్య, సందీప్, రామకృష్ణుడు,భవనాశి సాయి శ్రీ హిత్ పాల్గొన్నారు.

## సీపీఐ కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (నవరి 26 ):-**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ పరిరక్షణ కై భారత పౌరులమైన మేము భారత రాజ్యాంగ పీఠిక ప్రకటించిన ఆశయాలకు బద్దులమై వుంటామని, భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యవ్యవస్థగా నిర్మించేందుకు పూనిక వహిస్తామని,దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం ద్వారా సమాన అవకాశాలు పొందేలా కృషి చేస్తామని,కుల, మత, భాషాపరమైన విద్వేషాలకు లోనుకాకుండా సోదరభావం పెంచుకుని దేశ సమైక్యతకు దోహదం చేస్తామని,రాజ్యాంగ పీఠిక ప్రస్తావించిన లక్ష్యాల సాధనకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, తాలూకా తిరుమలేష్, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్,మధు, ఎల్లకృష్ణ, ఖదీర్, మారుతి, సీపీఐ నాయకులు భాస్కర్, బాలు, గోపి, రాముడు, మదన్ షావలి, రాము,లక్ష్మణ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ హై స్కూల్ లో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జనవరి 26)**
బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం లో ఉన్న జడ్పీహెచ్ హై స్కూల్ నందు హెడ్ మాస్టర్ శేషాచలం ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బేతంచర్ల టిడిపి మండల కన్వీనర్ ఉన్నం. ఎల్ల నాగయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌఖత్ అలీ, శ్రీదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిమ్మరాజు, స్థానిక ఉపాధ్యాయుడు మద్దిలేటి స్వామి, సలీం భాష , రామకృష్ణ, జనార్ధన గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు' నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి:

### అట్టడుగు వర్గాల గొంతుకగా పత్రిక నిలవాలని ఆకాంక్ష!





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
విలువలతో కూడిన జర్నలిజానికి నిదర్శనంగా, సామాన్యుల సమస్యలే ఎజెండాగా దూసుకుపోతున్న 'పల్లె వెలుగు' దినపత్రిక 2026 నూతన క్యాలెండర్‌ను పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తన నివాసంలో అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా యాజమాన్యానికి, ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమస్యలపై రాజీలేని పోరాటం 'పల్లె వెలుగు' సొంతం: ఎమ్మెల్యే కాటసాని క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "నేటి పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పల్లె వెలుగు పత్రిక అగ్రగామిగా నిలుస్తోంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పటిష్టమైన వారధిలా పనిచేస్తూ, నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తుండటం అభినందనీయం. ఈ నూతన సంవత్సరంలో పత్రిక మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు. గ్రామీణ చైతన్యానికి నిలువుటద్దం: ఎద్దుల శివారెడ్డి (వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు) వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి మాట్లాడుతూ.. పల్లె వెలుగు పత్రిక తన పేరుకు తగ్గట్టుగానే మారుమూల ప్రాంతాల్లో చైతన్యాన్ని నింపుతోందని కొనియాడారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలవడమే కాకుండా, సామాజిక బాధ్యతతో పత్రిక పనిచేస్తోందని, జర్నలిజం విలువలను కాపాడుతున్న పత్రికా సిబ్బందికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అట్టహాసంగా జరిగిన కార్యక్రమం: ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నాగేంద్రుడు, జిల్లా స్టాఫర్ మల్లికార్జున, మరియు నంది పత్రిక జిల్లా బ్యూరో మధు ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పత్రికా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## అతిగారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**ఒంటిమిట్ట పల్లి వెలుగు ప్రతినిధి జనవరి 26:**
రాజంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, స్వర్గీయ అతిగారి వెంకటయ్య మరణ వార్త తెలుసుకున్న వెంటనే ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు రాలేకపోయినందుకు తాను ఎంతగానో చింతిస్తున్నానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలోనే సోమవారం నాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు స్వయంగా సిద్ధవటం గ్రామానికి వచ్చినట్లు ఆయన చెప్పారు. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతిగారి కృష్ణ, అతిగారి దినేష్‌లతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ స్వర్గీయ అతిగారి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి రానున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రత్యేకంగా ఒంటిమిట్ట మండలం నుంచి జనసేన పార్టీ నాయకులు నిత్యానంద రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి,



ఎనమదాల కిరణ్ కుమార్, దున్నుతున్న రఘురాం రెడ్డి, కత్తి అయ్యావారయ్య, దొడ్డి నారాయణ ,వర కుమార్, నరసింహ, వినోద్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "రాజంపేట నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా స్వర్గీయ అతిగారి వెంకటయ్యకు మంచి పేరు, గౌరవం ఉంది. ఆయన మరణం ఎంతో బాధాకరమైన విషయం. ఆయన లేని లోటును



తీర్చడం ఎవరి తరం కాదు" అని అన్నారు. అలాగే స్వర్గీయ అతిగారి వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అతిగారి వెంకటయ్య సేవలను ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.

## ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 26 పల్లె వెలుగు-**
ఆళ్లగడ్డ పట్టణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక డి.ఎస్.పి కార్యాలయంలో డీఎస్పీకే ప్రమోద్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనము సమర్పించారు సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గణతంత్ర వేడుకల కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి. గౌరవ వందనం సమర్పించారు. గణతంత్ర దినోత్సవ గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ బేగం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణ పోలీస్



స్టేషన్లో సీఐ యుగంధర్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు పట్టణ ఎస్ఐ నగీన సిబ్బంది పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ కార్యాలయములో రూరల్ సీఐ బీవీ రమణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనము సమర్పించారు . రూరల్ ఎస్సై వరప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై వరప్రసాద్



జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు . పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com